




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
డిసెంబరు 14, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


ద గోట్ ఇండియా టూర్'లో భాగంగా ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి హైదరాబాద్‌కు రావడం రాష్ట్రవ్యాప్తంగా అభిమానుల్లో ఉత్సాహాన్ని ఉప్పొంగించింది. శనివారం ఉప్పల్ స్టేడియంలో నిర్వహించిన ఎగ్జిబిషన్ మ్యాచ్ ఫుట్‌బాల్ ప్రేమికులకు పండుగలా మారింది. వేల సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు మెస్సి ప్రతి కదలికను ఆసక్తిగా తిలకిస్తూ కేరింతలు కొట్టారు. అదే రోజు ఉదయం కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగిన ఘటనతో అక్కడ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేయడం, మెస్సి ముందుగానే వెళ్లిపోవడం చర్చనీయాంశమవ్వగా, హైదరాబాద్ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఆందోళనలకు తావులేకుండా ఉప్పల్‌లో నిర్వహించిన కార్యక్రమం పూర్తిస్థాయిలో ప్రశాంతంగా ముగియడం విశేషం.






# మెస్సి మానియా

## హైదరాబాద్‌లో ఉత్సాహంగా మెస్సి పర్యటన

### ఉప్పల్‌లో వేలాదిగా తరలివచ్చిన అభిమానులు

### కోల్‌కతా ఘటన నేపథ్యంలో అప్రమత్తమైన యంత్రాంగం

### ప్రశాంతంగా ముగిసిన ఎగ్జిబిషన్ మ్యాచ్

### ఈవెంట్‌ను నేరుగా పర్యవేక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : సాయంత్రం వేళ నుంచే ఉప్పల్ స్టేడియం పరిసరాలు అభిమానులతో కిటకిటలాడాయి. చిన్నారుల నుంచి యువత వరకు 'మెస్సి%"% మెస్సి%"%' అంటూ నినాదాలు చేస్తూ స్టేడియాన్ని మార్మోగించారు. మ్యాచ్ ప్రారంభమైన తర్వాత మెస్సి ఇరు జట్లతో కలిసి కొద్దిసేపు ఆటలో పాల్గొని ప్రేక్షకులను అలరించారు. మైదానం అంతా తిరుగుతూ అభిమానులకు అభివాదం చేస్తూ, మధ్యమధ్యలో బంతులను కిక్ చేసి గ్యాలరీల వైపు పంపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి గోల్స్ చేయడంతో స్టేడియం ఒక్కసారిగా హర్షధ్వానాలతో మార్మోగింది. ఫుట్‌బాల్ జెర్సీలు ధరించిన అభిమానులు, భారీ కటౌట్లు, ఫ్లెక్సీలతో ఉప్పల్ ప్రాంతం సందడిగా మారింది. మెస్సిని ప్రత్యక్షంగా చూడాలనే ఉత్సాహంతో వచ్చిన వారిలో యువతులతో పాటు చిన్నారులు పెద్ద సంఖ్యలో కనిపించారు. ఇదే రోజు సాయంత్రం కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మెస్సికి అధికారులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ఆయన ప్రయాణించే మార్గమంతా అభిమానులు వేచి ఉండి మెస్సి దర్శనంతో ఉల్లాసం వ్యక్తం చేశారు. జీ లాంజ్ వద్ద మెస్సి ఫొటోలు, ప్లకార్డులు పట్టుకుని

(మిగతా 2వ పేజీలో)





## 'పాలమూరు' తొలి దశ డీపీఆర్‌కు అనుమతి ఇవ్వాలి: ఉత్తమ్ కుమార్

### మైనర్ ఇరిగేషన్ కోటాలోని 45 టీఎంసీల వినియోగానికి కేంద్ర ఆమోదం కోరుతూ లేఖ

కృష్ణా ట్రిబ్యునల్-2 తీర్పు వేగవంతం చేయాలని జలశక్తి శాఖకు విజ్ఞప్తి

ఏపీ పోలవరం-నల్లమల్లసాగర్‌కు అనుమతులు ఇవ్వొద్దని స్పష్టం



## నేడే రెండో దశ గ్రామ పంచాయతీ పోరు

- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్
- 3,911 సర్పంచ్ పదవులకు 12,782 మంది అభ్యర్థులు బరిలో
- 29,917 వార్డులకు 71,071 మంది అభ్యర్థుల మధ్య పోటీ
- 415 సర్పంచ్, 8,307 వార్డులు ఇప్పటికే ఏకగ్రీవం
- పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన

## తెలంగాణలో పార్టీ పనితీరుపై రాహుల్‌గాంధీ సంతృప్తి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, పంచాయతీ ఫలితాలపై పీసీసీ చీఫ్ వివరాలు

భవిష్యత్తులోనూ ఇదే స్థాయి పనితీరు కొనసాగించాలని సూచన

శంషాబాద్ నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు నేతలతో కలిసి ప్రయాణం

సీఎం రేవంత్, మంత్రుల ఘన స్వాగతం

పార్టీ-ప్రభుత్వ సమన్వయంపై సానుకూల స్పందన



హైదరాబాద్/శంషాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పనితీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన రాహుల్‌కు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, తాజా ఎన్నికల ఫలితాలపై సమగ్రంగా వివరించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం, అలాగే పంచాయతీ ఎన్నికల్లో

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ అక్రమాలపై ప్రజాతీర్పు: కేటీఆర్

### పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు లభించిన విజయం ప్రజల మద్దతుకు నిదర్శనం

బలప్రయోగం చేసినా కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తప్పలేదన్న కేటీఆర్

సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనూ బీఆర్ఎస్ ప్రభావం

జిల్లాల నుంచి వచ్చిన నూతన సర్పంచ్‌లతో నందినగర్ సందడి

హైదరాబాద్: అధికార కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డుపెట్టుకుని బలప్రయోగానికి దిగినా, ప్రలోభాలు, బెదిరింపులు చేసినా పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వెంటే నిలిచారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. డిసెంబర్ 11న జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో గెలుపొందడం కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తికి స్పష్టమైన నిదర్శనమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు

(మిగతా 2వ పేజీలో)

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి

**మద్దతు తెలుపుతున్న అన్ని వర్గాల గ్రామ ప్రజలు**









యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి –లింగస్వామి ఇంటింటి ప్రచారం లో వేగాన్ని పెంచారు. ప్రచారంలో తన గెలుపు కు మద్దతు తెలుపుతున్న అన్ని వర్గాల ప్రజలు, విజయలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని పల్లె గోపాల్ రెడ్డి ప్రజలకు పిలుపునివ్వడం, సీనియర్ అడ్వకేట్ రాపర్తి కుమార్ మద్దతు ఇవ్వడం, జై దుర్గా మాత లారీ డ్రైవర్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు ఇవ్వడం, గ్రామంలోని యువజన సంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నారు, ఇంటింటి ప్రచారంలో ఓటరు మనసు లోని మాట జనం చెప్తున్నప్పుడు విని ఎంతో సంతోషిస్తూ మీ తరఫున గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలియజేశారు సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ ప్రచారంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, సిపిఐ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు

# నేడే రెండో దశ గ్రామ పంచాయతీ పోరు

**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్**

**3,911 సర్పంచ్ పదవులకు 12,782 మంది అభ్యర్థులు బరిలో**

**29,917 వార్డులకు 71,071 మంది అభ్యర్థుల మధ్య పోటీ**

**415 సర్పంచ్, 8,307 వార్డులు ఇప్పటికే ఏకగ్రీవం**

**పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన**



హైదరాబాద్: తెలంగాణలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది. ఈ విడతలో 3,911 సర్పంచ్ పదవుల కోసం 12,782 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, 29,917 వార్డు సభ్య స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే 415 సర్పంచ్ పదవులు, 8,307 వార్డులు ఏకగ్రీవమైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. రెండో విడతకు సంబంధించి ఐదు చోట్ల సర్పంచ్ స్థానాలతో పాటు 108 వార్డులకు నామినేషన్లు దాఖలు కాకపోవడంతో అక్కడ ఎన్నికలు రద్దయ్యాయి. అలాగే రెండు సర్పంచ్ స్థానాలు, 18 వార్డు ఎన్నికలపై కోర్టు స్టే ఉండటంతో ఆ ప్రాంతాల్లో పోలింగ్ జరగడం లేదు. పోలింగ్ అనంతరం అదే రోజు ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏదైనా కారణంతో వాయిదా పడితే మరుసటి రోజు ఆ ఎన్నికను చేపడతారు. పోలింగ్ పూర్తయ్యాక ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ వేసి మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. లెక్కింపు పూర్తయిన వెంటనే విజేతలను అధికారికంగా ప్రకటించనున్నారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రెండో దశ ఎన్నికల్లో ఒక్కో సర్పంచ్ స్థానానికి సగటున ముగ్గురు నుంచి నలుగురు అభ్యర్థులు పోటీ పడుతుండగా, వార్డు సభ్య స్థానాలకు సగటున ఇద్దరు నుంచి ముగ్గురు బరిలో ఉన్నారు. సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులు కేటాయించినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా ఇప్పటివరకు రూ.2.02 కోట్ల నగదు, రూ.3.46 కోట్ల విలువైన మద్యం, రూ.2.28 కోట్ల విలువైన డ్రగ్స్ సహా మొత్తం రూ.8.59 కోట్ల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. ఈ మేరకు 3,675 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ముందుజాగ్రత్తగా 33,262 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపింది.

# 'పాలమూరు' తొలిదశ డీపీఆర్‌కు అనుమతి ఇవ్వాలి: ఉత్తమ్

**మైనర్ ఇరిగేషన్ కోటాలోని 45 టీఎంసీల వినియోగానికి కేంద్ర ఆమోదం కోరుతూ లేఖ**

**కృష్ణా ట్రిబ్యునల్-2 తీర్పు వేగవంతం చేయాలని జలశక్తి శాఖకు విజ్ఞప్తి**

**ఏపీ పోలవరం-నల్లమల్లసాగర్‌కు అనుమతులు ఇవ్వొద్దని స్పష్టం**

**ఏఐబీపీ కింద తెలంగాణ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్**

**ఆల్మట్టి ఎత్తు పెంపు దిగువ రాష్ట్రాలకు నష్టం: ఉత్తమ్ ఆందోళన**



హైదరాబాద్/న్యూఢిల్లీ: పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు తొలి దశ కింద మైనర్ ఇరిగేషన్ కోటాలో మిగిలిన 45 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు సమర్పించిన సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)కు వెంటనే అనుమతి ఇవ్వాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జలశక్తి శాఖను కోరారు. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావుకు లేఖ రాశారు. కృష్ణా ట్రిబ్యునల్%-%2 నుంచి అవసరమైన అనుమతులు వచ్చిన తర్వాతే రెండో దశ పనులు చేపడతామని లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న అనుమతులను సత్వరమే మంజూరు చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ లేఖను నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా ఢిల్లీలో కాంతారావును కలిసి అందజేశారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌కు సంబంధించి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ)లోని వివిధ డైరెక్టరేట్ల నుంచి ఫాస్ట్‌ట్రాక్ విధానంలో అనుమతులు ఇప్పించాలని ఉత్తమ్ కోరారు. మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు చేసిన 45 టీఎంసీలతో పాటు పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల మళ్లింపుతో లభించిన మరో 45 టీఎంసీలు కలిపి మొత్తం 90 టీఎంసీలను పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయించినట్లు మంత్రి వివరించారు. సీడబ్ల్యూసీ లేవనెత్తిన సందేహాలను మే 6న నాగర్‌కర్నూల్ సీఈ నివృత్తి చేసినప్పటికీ ఇప్పటివరకు అనుమతులు రాకపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు డీపీఆర్‌కు సంబంధించి సీడబ్ల్యూసీలోని ఇరిగేషన్ ప్లానింగ్ డైరెక్టరేట్ నుంచి రావాల్సిన అనుమతులను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఏపీ%-%తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపిణీపై కృష్ణా ట్రిబ్యునల్%-%2 త్వరగా తీర్పు వెలువరించేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని సూచించారు. తీర్పు వస్తే నిర్మాణ దశలో ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు వేగంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఏపీ ప్రతిపాదించిన పోలవరం%-%నల్లమల్లసాగర్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని సీడబ్ల్యూసీతో పాటు ఇతర చట్టబద్ధ సంస్థలకు కేంద్రం ఆదేశాలు ఇవ్వాలని ఉత్తమ్ కోరారు. మరోవైపు ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును అడ్డుకోవాలని కేంద్రాన్ని కోరుతూ, డ్యామ్ ఎత్తు పెరిగితే దిగువన ఉన్న తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



# మెస్సి మానియా

అభిమానులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మధ్యాహ్నం నుంచే ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో మెస్సి పేరు మార్మోగుతూ, యువత భారీ బ్యానర్లు, జెర్సీలతో స్వాగతం పలికింది. సాయంత్రం నాలుగు గంటలకు స్టేడియం ముందు యువ క్రీడాకారులు ర్యాలీ నిర్వహించి 'ద గోట్ మెస్సి' అంటూ నినదించారు. కోల్‌కతా ఘటన నేపథ్యంలో మెస్సి హైదరాబాద్‌కు వస్తాడా? స్టేడియంలో కనిపిస్తాడా? అన్న సందేహాలు అభిమానులను వెంటాడాయి. అయితే శంషాబాద్‌లో విమానం ల్యాండ్ అయిన సమాచారం వెలువడగానే ఉత్కంఠ ఆనందంగా మారింది. రాత్రి 8.52 గంటలకు మెస్సి స్టేడియాన్ని వీడే వరకు ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. ఈ పర్యటనకు ముందు నుంచే సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, కోల్‌కతా ఘటన తర్వాత మరింత అప్రమత్తతతో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. విమానాశ్రయం నుంచి వసతి ఏర్పాట్లు, స్టేడియం వరకు అన్ని వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మెస్సి సంచరించిన ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ, క్రీడాకారులు, భద్రతా సిబ్బందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. మంత్రులను వేరే గ్యాలరీలో కూర్చోబెట్టారు. మ్యాచ్ ముగిసే వరకు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా కొనసాగాయి. 56 ఏళ్ల వయసులోనూ జెర్సీ ధరించి యువ ఆటగాళ్లతో పోటీపడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మైదానంలో పరుగులు తీయడం, గోల్స్ సాధించడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ దృశ్యాలకు సంబంధించిన వీడియోలు, చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అయ్యాయి.

# కోల్‌కతాలో మెస్సి ఈవెంట్ రసాభాస..

**గంగూలీ మాట వినకుండానే వెళ్లిపోయిన మెస్సి**

**కోల్‌కతాలో మెస్సీ కార్యక్రమం తీవ్ర గందరగోళం**

**భద్రతా కారణాలతో మధ్యలోనే వెళ్లిపోయిన మెస్సి**

**సౌరవ్ గంగూలీ విజ్ఞప్తిని తిరస్కరించిన మెస్సి బృందం**

**ప్రధాన నిర్వాహకుడు శతద్రు దత్తా అరెస్ట్**

**టికెట్ డబ్బులు వాపస్ ఇస్తానని చెప్పి పోస్ట్ డిలీట్**



ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులకు తీవ్ర నిరాశ ఎదురైంది. కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో శనివారం జరిగిన 'గోట్ టూర్' కార్యక్రమం తీవ్ర గందరగోళానికి, రసాభాసకు దారితీసింది. భద్రతా లోపం తలెత్తే సూచనలు కనిపించడంతో మెస్సి కార్యక్రమం మధ్యలోనే నిష్క్రమించారు. అనంతరం ఈ ఘటనకు బాధ్యుడిగా భావిస్తున్న ప్రధాన నిర్వాహకుడు శతద్రు దత్తాను పోలీసులు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు. అధిక ధరలకు టికెట్లు కొనుగోలు చేసినప్పటికీ, మైదానంలో ఉన్న జనం అడ్డుగా ఉండటంతో తమకు మెస్సి కనిపించడం లేదంటూ ప్రేక్షకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిసేపటికే గ్యాలరీలో అశాంతి చెలరేగి, స్టేడియంలోకి బాటిళ్లు విసరడం మొదలుపెట్టారు. పరిస్థితి చేయి దాటిపోతుందని గమనించిన మెస్సి బృందం వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకుంది. ఆ సమయంలో భారత మాజీ క్రికెట్ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, నిర్వాహకుడు శతద్రు దత్తా మరికొంత సేపు ఉండాలని మెస్సిని కోరారు. అయితే, భద్రతాపరమైన అంశాలలో రాజీపడేది లేదని స్పష్టం చేసిన మెస్సి బృందం వారి విజ్ఞప్తిని సున్నితంగా తిరస్కరించింది. తన సహచరులు రోడ్రిగో డి పాల్, లూయిస్ సువారెజ్‌లతో కలిసి మెస్సి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు మెస్సి మైదానంలో గడిపింది కేవలం 20 నిమిషాలే. ఆ సమయంలో కూడా ఆయన చుట్టూ మంత్రులు, వీఐపీలు, సిబ్బంది ఉండటంతో అభిమానులు ఆయన్ను సరిగా చూడలేకపోయారు. ఈ ఘటన తర్వాత, టికెట్ డబ్బులు వాపసు ఇస్తానని శతద్రు దత్తా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి, కాసేపటికే దాన్ని తొలగించారు. అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు కోల్‌కతా ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# తెలంగాణలో పార్టీ పనితీరుపై రాహుల్‌గాంధీ సంతృప్తి

పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో గెలుపొందిన అంశాలను పీసీసీ చీఫ్ రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై రాహుల్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విధంగా ప్రభుత్వం, పార్టీ కలిసి పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. ఇదే పనితీరు కొనసాగితే రాష్ట్రంలో పార్టీ స్థానం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్‌గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథ్, సచిన్ సావంత్‌తో పాటు పలువురు మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శంషాబాద్ నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు రాహుల్‌తో కలిసి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ ఒకే కారులో ప్రయాణించారు. పార్టీ నేతలు, మంత్రులతో జరిగిన అనౌపచారిక చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల వ్యూహాలపై కూడా స్వల్పంగా చర్చ జరిగినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై పార్టీ అధిష్ఠానం సానుకూలంగా ఉందన్న సంకేతంగా రాహుల్ వ్యాఖ్యలను పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



## వనస్థలిపురం బచ్పన్ అకాడమిక్ స్కూల్ లో " ఏ పాక్ ఏ న్యూ ఎరా " పేరిట విజ్ఞాన ప్రదర్శన

ఎల్బీనగర్ 13 డిసెంబర్

వనస్థలిపురం బచ్పన్ ఆకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో ఏ పాక్ ఏ న్యూ ఎరా పేరిట విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బచ్పన్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్స్ కె. శ్రీకాంత్ రెడ్డి, కే. రూపా రెడ్డి, కే. కౌశిక్ రెడ్డి, బచ్పన్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ కల్పవల్లి లు ముఖ్య అతిథులకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ ప్రదర్శనలకు సంబంధించిన నమూనాలను ప్రదర్శించి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను, విష పరిజ్ఞానాన్ని మేధా సంపతిని ఇనుమడింప చేస్తాయని గుర్తు చేశారు. అంతే కాకుండా నాగరికత మన జీవితాన్ని ఎలా మార్చిందో చెబుతుందని, సంస్కృతి మనం ఎలా జీవించాలో నేర్పిందని అన్నారు. ఈ విజ్ఞాన ప్రదర్శన ద్వారా కొత్త విజ్ఞానంతో సరికొత్త యుగానికి ఆహ్వానం పలుకుదామని వారు వెల్లడించారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో తమ ప్రతిభ పాటవాలు చూపించిన విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు. వీరికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు అడ్మిన్ బృందానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించారు.



## అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

మాదాపూర్ వార్త మిర్రర్ :

మాదాపూర్ లో నీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నాట్య గురువు శ్రీమతి అనూష శ్రీనివాస్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, గంధము పూయరుగా, తక్కువేమి మనకు, జతిస్వరం, వరవీణా, తిల్లాన అంశాలను మాన్యశ్రీ, లలిత, దియా, హర్షిత, సంహిత, జోషిత, ముగ్ధ, లాస్య, శ్రీ కృతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




## ఫుడ్ పాయిజన్ బాధ్యులను సస్పెండ్ చేయాలి......

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలో నీ చంద్ర నాయక్ తండ ప్రభుత్వ పాఠశాల ఫుడ్ పాయిజన్ బాధ్యులను సస్పెండ్ చేయాలి. టి.రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పోషక పదార్థాలు తో కూడిన ఆహారం ఇచ్చి వారి ఆరోగ్యాలను కాపాడవలసిన ది పోయి చందా నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో 44 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి హాస్పిటల్ చికిత్స కి అయినారు శుక్రవారం నాడు జెరిగిన సంఘటన రెండు రోజులు గడుసున్నప్పటికీ బాధ్యుల పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇది తెలంగాణ ప్రభుత్వానికి సిగ్గుచేటు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ ప్రభుత్వ హాస్పిటల్ వెళ్లి విద్యార్థులను పరామర్శించి.మాట్లాడుతూ. అక్షయపాత్ర. వాళ్లు సప్లై చేస్తున్నారా.. లేక అక్కడనే తయారు చేస్తున్నారా. సమగ్ర విచారణ జరిపి బాధ్యులు ఎంతటి వారైనా వెంటనే శిక్షించాలి.. కోటి ఆశలతోటి తల్లిదండ్రులు తమ పిల్లలకు విజ్ఞానం బోధిస్తారని నాణ్యమైనటువంటి ఆహారం ఇస్తారని ఆశతో బడికి పంపితే వారి ప్రాణాలతో మీరు చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోము. ఏం.ఈ. ఓ. స్కూల్ ప్రిన్సిపాల్ తక్షణమే పదవుల నుంచి తప్పుకోవాలి. ఇలాంటి సంఘటనలు తెలంగాణలో అక్కడక్కడ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై చర్యలు తీసుకోక.పోవడం దుర్మార్గ చర్య బాధాకరం.. అని అన్నారు. ఈ కార్యక్రమంలో. రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ ఉపాధ్యక్షులు. తుపాకుల రాములు. బి. నారాయణ శేర్లింగంపల్లి సిపిఐ కార్యవర్గ సభ్యులు. ఎస్.కొండలయ్య డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి పాల్గొన్నారు.



## అన్నమయ్యపురంలో ఆకట్టుకున్న గురు శిష్యుల అన్నమ స్వరార్చన.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : డా. శోభా రాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరుగుతున్న మధ్యాహ్న అన్నదానం ఈ వారం 100 మందికి పైగా భోజన ప్రసాదం పంచారు. కాగా సాయంత్రం స్వరార్చన లో భాగంగా, గురువు శ్రీమతి ఓలేటి సృజన, శిష్యురాలు వంచ శృతి సంయుక్తంగా "శరణు సిద్ధి వినాయక, చక్కని తల్లికి, జగడపు, రామచంద్రుడితడు, వెట్టి వలపు, గరుడాద్రి, శ్రావణ బహుళాష్టమి" అనే ప్రఖ్యాత సంకీర్తనలను భక్తి శ్రద్ధలతో ఆలపించి అందరి మన్ననలు పొందారు. అన్నమాచార్య భావనా వాహిని పక్షాన కళాకారులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ , సంస్థ వ్యవస్థాపకురాలు శోభారాజు జ్ఞాపికలతో సత్కరించారు. చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.

## మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో సమావేశం......

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ లో మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మల్లారెడ్డి, సంగా రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,అల్లావుద్దీన్ పటేల్ పాల్గొన్నారు , ఈ సందర్భంగా బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ... శేరిలింగంపల్లి డివిజన్ లో మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ బలంగా తయారుఅయిందని,శేరిలింగంపల్లి డివిజన్ మూడు డివిజన్లుగా విభజన జరగడం వలన మూడు డివిజన్లు కూడా బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం అని ఆశాభావం వ్యక్తం చేశారు .త్వరలో జీ ఎచ్ ఎమ్ సీ ఎలక్షన్స్ వస్తాయని,డివిజన్ కార్యకర్తలు అందరూ రవి కు సహాయ సహకారాలు అందించాలని,అందరూ కలిసి కట్టుగా పని వేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో డా.రవి కుమార్ యాదవ్ వెంకట్ రెడ్డి,సాయి నందన్ ముదిరాజ్,శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్, సంతోష్ ముదిరాజ్, బల్ రాజ్ గౌడ్,ఎమ్ డి .గౌస్,అనంత రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..



# బీజేపీ సర్పంచ్ లకు ఘన సన్మానం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**





కల్వకుర్తి ఊర్కొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ ప్రతినిధి:- స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు ఘనంగా సన్మానించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఊర్కొండ మండల బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందినటువంటి సర్పంచులకు, ఉప సర్పంచు లకు,వార్డు మెంబర్లకు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరైఆయన మాట్లాడుతూ... ప్రతినిత్యం ప్రజల్లో ఉండి ప్రజా ఉద్యమాలు చేసి పార్టీని బలోపేతం చేసి ఈ రోజు సర్పంచులుగా గెలుపొందినటువంటి అభ్యర్థులకు,పోరాడి ఓడిన అభ్యర్థులకు అందరికీ శు భాకాంక్షలతో పాటు గెలుపోటములు సహజమనీ ప్రతినిత్యం పనిచేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి,నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అలివేలు ఆంజనేయులు, మరియు తిరుపతమ్మ, మణికంఠ,ఉప సర్పంచులు శ్రీనివాస్ రేపని , తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పరశురాం,ఉపాధ్యక్షులు శివ, ప్రవీణ్ రెడ్డి కొమ్ము శీను,సుందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు .

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 162వ అన్నదాన కార్యక్రమం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఈ శనివారం 162వ అన్నదాన కార్యక్రమాన్ని గంగారంలోని హెూప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 2500 మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఇందులో భాగంగా హెూప్ చైర్మన్ కొండ విజయ్కుమార్ అభిమాని స్వయంగా గీచిన చిత్రపటాన్ని హెూప్ సభ్యురాలు అపర్ణకు అందజేశాడు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గౌడన్న లకు కాటమయ్య కిట్లు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.!

**గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందించేందుకు కృషి చేస్తా ఉప్పల లింగస్వామి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి నారాయణపురం స్థానిక ఎన్నికల ప్రచారంలో గీత కార్మికులతో ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గీతా కార్మికులకు కాటమయ్య కిట్లను (సేఫ్టీ మూకులు) అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. నారాయణపూర్ గీత కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. నారాయణపూర్ గ్రామంలో గీత కార్మికులకు కాటమయ్య కిట్లను (సేఫ్టీ మొకులు) అందిస్తామని తెలిపారు. సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు



# సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కలిసిన జై దుర్గా మాత లారీ డ్రైవర్స్ అసోసియేశాన్

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 13 ( వార్త మిర్రర్): సిపిఐ పార్టీ,బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగ స్వామి లను మర్యాదపూర్వకంగా కలిశారు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం జై దుర్గా మాత లారీ డ్రైవర్స్ అసోసియేషన్ వారు.ఈ కార్యక్రమంలో కొండ వినయ్ గౌడ్,ఎడ్ల వెంకటేష్ యాదవ్,వనమోని గోపాల్ ముదిరాజ్,ఎర్రోళ్ల మల్లేష్,ఐటి పాముల లింగస్వామి,నినావత్ రవీందర్ నాయక్,గవ్వల శ్రీను,పొట్ట లింగస్వామి,చెరుకుపల్లి శివ,దుర్గం వెంకటేష్,రాపర్తి బిక్షం, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



# నామని జగన్నాథం భీమనపల్లి రామయ్య సర్పంచులను ఘనంగా సన్మానించిన కంచుకట్ల సంపత్

ప్రత్యేక ప్రతినిధి గట్టుప్పల్ ( వార్త మిర్రర్) డిసెంబర్ 13:

మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రం సర్పంచిగా గెలిచిన నామని జగన్నాథం అదే విధంగా నామాపురం గ్రామంలో సర్పంచ్ గా గెలిచిన బీమనపల్లి రామయ్య లను మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ అదేవిధముగా కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం మాదగాని గోపాల్ బీసీ నాయకులు గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు మహమ్మద్ అబ్బాస్ ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా కంచుకట్ల సంపత్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నియోజకవర్గంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సర్పంచులను గెలిపించి బహుమతిగా ఇచ్చినామన్నారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి ద్యేయంగా పెట్టుకొని గెలిచిన సర్పంచులు అహర్నిశలు ప్రజలకు సేవలు చేస్తార ని అన్నారు. ఈ సందర్భంగా గట్టుప్పల మండల హెడ్ క్వార్టర్ సర్పంచ్ నామని జగన్నాథం మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన మండలంలో వివిధ విభాగాలకు చెందిన ఆఫీసులను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తీసుకొచ్చి ఏర్పాటు చేస్తామని అన్నారు. మాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు మరియు మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం మునుగో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్, మాధగాని, గోపాల్, కంచుకట్ల సుభాష్, భీమనపల్లి రామయ్య నామపురం సర్పంచ్, మహమ్మద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.





## నమ్మకంతో గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బెల్లంకొండ నరసింహ గౌడ్.

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 13, ( వార్త మిర్రర్) :యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరపున బెల్లంకొండ నరసింహ గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా నిలబడడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం రోజున ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లకు తనని బ్యాట్ గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి అని అభ్యర్థించారు. గత పది సంవత్సరాలు నుండి నేను ఎలాంటి రాజకీయంతో సంబంధం లేకుండా నా సొంత నిధులనుండి పేదవారికి సహాయ, సహకారాలు అందిస్తూ వస్తున్నాను. నాకు పదవులు అక్కరలేదు. రాజకీయం అక్కరలేదు. కేవలం మన గ్రామ పంచాయతీలోని పేద ప్రజల బాధలను చూడలేక ఎంతోకొంత నా శక్తి కొలది సహాయం చేస్తూ వస్తున్నాను. కాబట్టి నా సేవలను గుర్తించి చాలా మంది నాతో ఎలాంటి పదవులు లేకుండానే మీరు సహాయ, సహకారాలు అందిస్తున్నారు, అదే మన గ్రామానికి సర్పంచిగా గెలిస్తే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయగలరు అని నన్ను ప్రోత్సహించి బిజెపి పార్టీ బలపరిచి బిఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచి అభ్యర్థిగా నిలబెట్టారు. కావున మీరు బ్యాట్ గుర్తు పైన ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించండి, నేను మన గ్రామ పంచాయతీని అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దుతాను అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేసే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఎన్నుకోండి: రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

### శ్రీజ్యోతి బీమ్ భరత్




వార్త మిర్రర్ డిసెంబర్ 13 శంకర్‌పల్లి:

గ్రామాలను అభివృద్ధి చేసే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఎన్నుకోండి అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో నేడు జరగనున్నాయని, ప్రజలతో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధితో పాటు ఎలాంటి సమస్యలు ఉండవని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసే అభివృద్ధి పనులను చూసి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని శ్రీజ్యోతి భీమ్ భరత్ కోరారు.

## బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి: గ్రామ అధ్యక్షుడు మాణిక్య రెడ్డి



వార్త మిర్రర్ డిసెంబర్ 13 శంకర్‌పల్లి:

బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని టంగుటూరు గ్రామ అధ్యక్షుడు బద్దం మాణిక్య రెడ్డి పిలుపునిచ్చారు. శంకర్‌పల్లిలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ క్రమశిక్షణ గల బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పని చేసిందని గుర్తు చేశారు. ఈయనతో పాటు పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## సి సి రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కిష్టంపేట 6 వ వార్డ్ ప్రజలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 13జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట 6 వ వార్డ్ లో సిసి రోడ్లు లేక, వర్షపు నీటితో గుంతల మయంగా మారిన దుస్థితి 6 వ వార్డ్ వాసులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ప్రభుత్వ అధికారులు సమస్యను పరిష్కరించాలని 6 వార్డు అభ్యర్థి తిరుమల శంకరయ్య డిమాండ్ చేశారు. శనివారం రోజున 6 వ వార్డ్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుమల శంకర్ మాట్లాడుతూ కిష్టంపేట లోని 6 వార్డు నందు మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరి విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తేలికపాటి వర్షం పడిన ఇక్కడి దారి మొత్తం గుంతలమయంతో, బురద ఎక్కువగా ఉండడంతో వృద్ధులు, చిన్నారులు నడవలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. నేనూ వార్డ్ మెంబెర్ గా గెలిచిన వెంటనే మొట్ట మొదటి కార్యక్రమం 6 వార్డ్ లో సీసీ రోడ్డు తో పాటు మౌలిక వసతులు కల్పించడమే నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమం లో 6 వ వార్డ్ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు



## జనగా%శీ%లో ఎగిరేది బిఆర్ఎస్ జండానే బిఆర్ఎస్ నాయకుడు నాతి రాజుగౌడ్ ( బంగారి)

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 13( వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి నారాయణపూర్ మండల లోని జనగాం గ్రామంలో ఎగిరేది బిజెపి బలపరిచిన బిఆర్ఎస్అభ్యర్థి బెల్లంకొండ నరసింహదే విజయమని వ్యక్తం చేశారు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నాతి రాజు గౌడ్ గౌడ్( బంగారి) జనగాం గ్రామంలో ఏ వ్యక్తిని కదిలించినమాఊరు సర్పంచిగా అన్ని విధాలుగ అర్హతలు కలిగి ఉన్న వ్యక్తి బెల్లంకొండ నరసింహ అని పేద ప్రజల అన్నిఅవసరాలు తీర్చే గలిగేశక్తి తనకు ఉన్నదని గ్రామ అభివృద్ధి ఎంతో తోడుపడుతూ ఆదరిస్తారని జనగాం గ్రామాన్ని ఒక మంచి మోడల్ గ్రామముగా తీర్చిదిద్ది ఆదరిస్తారని ప్రజలకు తమపై ఎంతో విశ్వాసం ఉందని సమర్ధమంతమైన పరిపాలన అందిస్తాడనితన గెలుపు ఎవరు ఆపలేరని ఈ సందర్భంగా తెలియజేశారు

# ఇంటింటికి ఓం సోలార్ ఎనర్జీ సర్వీసెస్

**సోలార్ వాడండి విద్యుత్ బిల్లును తగ్గించండి**

**కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో హెూం సోలార్ ఎనర్జీ సర్వీస్**

**విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించి, ఆదాయం పొందవచ్చు**

**ఓం సోలార్ ఎనర్జీ సర్వీస్ వ్యవస్థాపకులు గుండా వెంకటేశ్వర గుప్తా**



దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ ::విద్యుత్ గురించి టెన్షన్ వద్దు. మీ ఇంటి పైకప్పు పైనే సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకొని ఇంటికి సరిపడా విద్యుత్‌ను వాడుకోవచ్చు అని ఓం సోలార్ ఎనర్జీ సర్వీసెస్ ఎండి గుండా వెంకటేశ్వర గుప్తా తెలిపారు. దేవరకొండ పట్టణంలో శనివారం నాడు శ్రీ వాసవి నా వాసవి కళ్యాణమండపం లో ఓం సోలార్ ఎనర్జీ సర్వీస్ వారు సోలార్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓం సోలార్ ఎనర్జీ సర్వీస్ వ్యవస్థాపకులు గుండా వెంకటేశ్వర గుప్తా ముఖ్య అతిథులుగా హాజరై సోలార్ వల్లే కలిగే ప్రయోజనాలను తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఈ ప్రయోజనం పొందవచ్చు అని అవసరానికి ఎక్కువైన విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించి, ఆదాయం కూడా పొందవచ్చు అని వారన్నారు.సాంప్రదాయ విద్యుత్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడం, పర్యావరణ హితమైన విద్యుత్‌ను ప్రోత్సహించడం కోసం కేంద్ర ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. సోలార్ ప్యానెల్స్ పెట్టుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ. 78,000 వరకు సబ్సిడీ, 100% కరెంటు బిల్లు ఫ్రీ, సౌర శక్తి క్లీన్ %ఒ% గ్రీన్ ఎనర్జీ లతోపాటు బ్యాంకులోను సదుపాయం కూడా కల్పిస్తుందని వారు తెలిపారు. అంతేకాకుండా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా ఇంటిపై సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే విద్యుత్ బిల్లుల బాధ తప్పుతుంది అని ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ ఇస్తుంది అని స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణానికి మేలు చేసినట్లు అవుతుంది,ప్రధానంగా కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయి అని వారు తెలిపారు.దేశంలో సౌర విద్యుత్ వాడకాన్ని పెంచడం విద్యుత్ కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడం ఈ పథకం మరో లక్ష్యం అని ఇంటిపై సోలార్ ప్యానెల్స్ పెట్టుకోవడానికి ఈ పథకం కింద ప్రభుత్వం డబ్బు సహాయం చేస్తుంది అని సోలార్ ప్యానెల్స్ పెట్టుకున్న తర్వాత 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చు. అని తెలిపారు. ఒకవేళ ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే, దానిని ప్రభుత్వానికి అమ్మవచ్చు అని పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కూడా ఈ పథకం దోహదపడుతుంది అని వారన్నారు.స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వాళ్లం అవుతాము అంతేకాకుండా సోలార్ ప్యానెల్స్ ద్వారా ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే, దాన్ని ప్రభుత్వానికి అమ్మే అవకాశం ఉందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు దేవరకొండ ఓం సోలార్ ఎనర్జీ సర్వీసెస్ ఆదికృత డీలర్ ఏర్వా కృష్ణయ్య క్రాంతి కుమార్ లను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చీదేళ్ళ వెంకటేశ్వర్లు తాడూరు సత్యనారాయణ సముద్రాల ప్రభాకర్ చేరుపల్లి నరసింహ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మడమడక గ్రామ పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కావటి అనూష ఆంజనేయులు**





దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ :గ్రామ అభివృద్ధికి మరొకసారి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని దేవరకొండ మండలంలోని మడమడక శాఖవల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా కావాటి అనూష ఆంజనేయులు అన్నారు. శనివారం ఇరు గ్రామాలలో ఇంటింటికి ప్రచారంలో భాగంగా తన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తాను గతంలోని సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉందని కలుపుకొని పోయేటువంటి స్వభావం తనదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తనకు పూర్తి సహకారం అందిస్తానని చెప్పారని తెలిపారు. తనతో పాటు వార్డు సభ్యులను సైతం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గ్రామ పెద్దలు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలి

**ఫ్యూచర్ సిటీ కాకుండా విలేజ్లుగా మార్చాలి**

**పట్టణాలకు సమానంగా గ్రామాలలో సదుపాయాలు కల్పించాలి : ఎమ్మెల్యే జూలకంటి**



మిర్యాలగూడ ,డిసెంబర్ 13:- (వార్త మిర్రర్)నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులను సర్పంచ్ ఎన్నికలలో ఎన్నుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎం పార్టీ అభ్యర్థులు నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నారని ప్రజా సేవకులుగా నిలిచే సిపిఎం పార్టీ అభ్యర్థులను సర్పంచి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాలలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ నాయకులను గెలిపించాలని, అదేవిధంగా సిపిఎం మద్దతుతో నిలిచిన అభ్యర్థులను గెలిపించి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. డబ్బు మద్యానికి ప్రలోభాలకు గురై ఓటును అమ్ముకోకూడదని సూచించారు. తాత్కాలిక ప్రయోజనాలకు ఓటును అమ్ముకుంటే ఐదు సంవత్సరాలు నష్టపోవాల్సి వస్తుందని ఓటర్లు గుర్తించుకోవాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని సూచించారు. ఇప్పుడు వరకు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని రెండు సంవత్సరాల పాటు ప్రత్యేక అధికారుల పాలన నడవడంతో గ్రామాలలో సమస్యలు తీవ్రంగా తిష్ట వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీ రూపొందించడం కాదు ఫ్యూచర్ విలేజిలుగా మార్చేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాల మాదిరిగానే గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. దేశంలో కేరళ రాష్ట్రంలో మాదిరిగానే స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వాలని బడ్జెట్లో సరైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ప్రజల కోసం పనిచేసే నాయకులకు గెలిపించుకున్నట్లయితే గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వినోద్ నాయక్, నాయకులు బొచ్చు కోటి రెడ్డి, ఉన్నాం వెంకటేశ్వర్లు నాగయ్య, నాగరాజు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో పెద్దపల్లి,గద్వాల జిల్లాను బీసీలు ఆదర్శంగా తీసుకోవాలి

**జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించండి**

**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



మిర్యాలగూడ డిసెంబర్ 13:- (వార్త మిర్రర్) గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను రాజకీయ పార్టీలకతీతంగా బీసీలు ఐక్యమత్యంతో బీసీలకే ఓటు అనే నినాదంతో బీసీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక స్థానాలలో గెలిపించుకొని బీసీల రాజకీయ చైతన్యాన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కోరారు. అగ్రకులాలకు చెందిన రాజకీయ నాయకులు అక్రమంగా కూడబెట్టిన డబ్బుతో బీసీల ఓట్లను తమ నోట్లతో కొనుగోలు చేసి బీసీ అభ్యర్థులని ఓడించాలని కుట్రలు చేస్తున్నారని, అత్యధిక జనాభా ఉండి కూడా అగ్రకులాల అభ్యర్థులు విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి వజ్రాయుధంలాంటి ఓటును అగ్రకులాలకు వేసి మోసపోవద్దని, బీసీల తలరాతలు మారాలంటే బీసీల ఓటు బీసీలకే వేసుకుని ఓటు మనదే సీటు మనదే అనే స్ఫూర్తితో ఎన్నికల్లో బీసీలంతా వ్యవహరించాలని ఆయన కోరారు. పెద్దపెల్లి, గద్వాల జిల్లాలో 69 శాతం బీసీలు సర్పంచులుగా గెలిచారని ఆ జిల్లాలను ఆదర్శంగా తీసుకొని బీసీలు పెద్ద ఎత్తున సర్పంచులుగా గెలవాలన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య కుమ్మరి కుంట్ల సుధాకర్ దోనేటి అశోక్ పాల్గొన్నారు

# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్తును పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్రపవర్




మిర్యాలగూడ ,డిసెంబర్ 13:-( వార్త మిర్రర్) గ్రామపంచాయతీల ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని నల్లగొండ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్రపవార్ తెలిపారు. శనివారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి, దామరచర్ల మండలంలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టేజ్ టు ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ లో సుమారు 2,500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి మండలానికి డిఎస్పి, సిఐ అధికారులను పర్యవేక్షణకు నియమించామని ఆయన తెలిపారు. శాంతి భద్రతలకు, ఎన్నికల నిబంధనలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిరసనలు చేస్తే నల్లగొండ డివిజన్ లో తీసుకున్నామని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లోనీ రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ చేశామన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డి ప్రసాద్, ఎస్ఐలు ఎం.లక్ష్మయ్య, సతీశ్ రెడ్డిలున్నారు.

# గిరిజా నగర్ తండాను ఆదర్శమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా

### మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై వేసి గెలిపించండి

### సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ గిరిజా నగర్ తండాను ఆదర్శమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాడు దేవరకొండ మండలం గిరిజా నగర్ తండా లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజా నగర్ తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నేనావత్ బుజ్జి హరిలాల్ నాయక్ ను మీ అమూల్యమైన ఓటు ను కత్తెర గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలు ఆనందంగా ఉండాలని గత పది సంవత్సరాల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా పాలనలో ప్రజల సుభిక్షం కోసం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పేదవాడికి సన్న బియ్యం అర్హులైన వారికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు రైతుబంధు రైతు బీమా ప్రభుత్వపరమైన కార్యక్రమాలను ప్రజా శ్రేయస్సు కోసమే ప్రజా పాలన ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల మెరుగుదల అత్యవసరమని, వాటిని ప్రాధాన్యతగా తీసుకుని పనులు చేపడతామని వారు హామీ ఇచ్చారు. గిరిజా నగర్ తాండ ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ అభివృద్ధి పట్ల నా నిబద్ధతను వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన సాధారణ వ్యక్తినీ మీ ఆశీస్సులు మీ మద్దతు మంచి మార్పు తీసుకురావడమే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని గ్రామస్తులు, ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటును రింగ్ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని వారు కోరారు.

# గన్నెర్ల పల్లి సర్పంచ్ అభ్యర్థి రామవత్ మంగ్లీ శివాను గెలిపించండి





చందంపేట డిసెంబర్ 13 వార్త మిర్రర్::చందంపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గన్నెర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రామావత్ మంగ్లి – శివ నాయక్ అభ్యర్థి ప్రచారంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంతన్న పాలనలో ప్రజా పాలనలో చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేసి మీ గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఓటర్లను కోరారు..అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే మీ గ్రామాలు త్వరగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో, 10 సంవత్సరాల గడిల పాలనలో గ్రామపంచాయతీలు, పట్టణాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఈ ప్రజా పాలనలోనే గ్రామపంచాయతీలను చక్కదిద్దుకుందామని అన్నారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సన్న బియ్యం, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు అందుతున్నాయని అన్నారు. అందుకే సర్పంచ్ అభ్యర్థులకు మరియు వార్డు మెంబర్లకు ఈ యొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..

## బిజెపి పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలక రాజు చందన రాజు గడప గడపకు ప్రచారం



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 13( వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేలు గ్రామ పంచాయతీ పరిధిలో బిజెపీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలక రాజు చందన రాజు గత నాలుగు రోజులు నుంచి ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలక రాజు చందన రాజు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించ గలరని ఓటర్లను అభ్యర్థించారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారం మన కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని, అలాగే రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. కావున మన గ్రామ పంచాయతీలో ఎలాంటి పనులైనా సునాయాసంగా జరుగుతాయని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. కావున పని చేసే వారిని అధిక మెజార్టీతో గెలిపించుకుని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రేట్లను తగ్గించండి

ముంబై, డిసెంబర్ 9: వడ్డీరేట్లను తగ్గించాలని ప్రభుత్వరంగ బ్యాంకులతోపాటు ప్రైవేట్ బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సూచించారు. మంగళవారం ప్రభుత్వరంగ బ్యాంకుల ఎండీ, సీఈవోలతోపాటు పలు ప్రైవేట్ బ్యాంక్‌ల బాస్‌లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వడ్డీరేట్లను తగ్గిస్తూ ఆర్బీఐ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గించి వృద్ధికి ఊతమివ్వాలని సూచించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ఆర్బీఐ కీలక వడ్డీరేట్లను 125 బేసిస్ పాయింట్లు దించి రెపోరేటును 5.25 శాతానికి దించిన విషయం తెలిసిందే.

# అన్మోల్ అంబానీపై కేసు



న్యూఢిల్లీ, డిసెంబర్ 9: ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కుమారుడు జై అన్మోల్ అంబానీతోపాటు రిలయన్స్ హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌పై సీబీఐ కేసు దాఖలు చేసింది. యూనియన్ బ్యాంక్‌కు రూ.228 కోట్ల మేర నష్టం వాటిల్లేలా తీసుకున్న నిర్ణయంపై ఈ కేసు నమోదు చేసింది. బ్యాంక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీబీఐ .. రిలయన్స్ హెూం ఫైనాన్స్ లిమిటెడ్ డైరెక్టర్‌గా ఉన్న జై అన్మోల్ అంబానీతోపాటు రవీంద్ర శరద్ సుధాకర్‌పై కూడా కేసు దాఖలు చేసింది. ముంబై శాఖ నుంచి రిలయన్స్ హెూం ఫైనాన్స్ కంపెనీ రూ.450 కోట్ల మేర రుణంగా తీసుకున్నారు.

# కార్లపై డిస్కౌంట్లే.. డిస్కౌంట్లు.. 2లక్షల వరకు ఇస్తున్న ఆటోమొబైల్ సంస్థలు



వాహన కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు డిస్కౌంట్లను తెరపైకి తీసుకొచ్చాయి. రూపాయి చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోతుండటంతో ఒకవైపు ధరలు పెంచుతున్న సంస్థలు..మరోవైపు పలు మాడళ్లపై భారీగా రాయితీలు ఇస్తున్నట్టు ప్రకటించాయి. ఖీఖఎవఎశీశీఎ ుఇథవతీ ఎఫ్థ్ఖ్యిఖజూజూ శ్రీఱఅనివసఱఅ్వశ్రీవస్త్రతీఖఎ ణవఎవఎఎవతీ 14, 2025 / 01:23ాపీ ×ూకార్లపై డిస్కౌంట్లే.. డిస్కౌంట్లు.. రూ 2 లక్షల వరకు ఇస్తున్న ఆటోమొబైల్ సంస్థలున్యూఢిల్లీ, డిసెంబర్ 13: వాహన కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు డిస్కౌంట్లను తెరపైకి తీసుకొచ్చాయి. రూపాయి చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోతుండటంతో ఒకవైపు ధరలు పెంచుతున్న సంస్థలు..మరోవైపు పలు మాడళ్లపై భారీగా రాయితీలు ఇస్తున్నట్టు ప్రకటించాయి. ప్రతియేడాది డిసెంబర్ నెలలో రాయితీలు ప్రకటించే సంస్థలు, డీలర్లు ఈసారి కూడా భారీ స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చాయి. తమ వద్ద ఉన్న స్టాక్‌ను క్లియర్ చేసుకోవడానికి డిస్కౌంట్ల రూపంలో అందిస్తున్నాయి. నూతన సంవత్సరంలో నూతన కార్లను మాత్రమే కొనుగోలుదారులకు అందించాలనే ఉద్దేశంతో కొందరు డీలర్లు పాత కారును మాకు ఇచ్చివేయండి..కొత్త కారుతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకండని ప్రకటనలు కూడా విడుదల చేశాయి.ాూఉజవతీఱంవఎవత్‌దేశీయ, అంతర్జాతీయ ఆటోమొబైల్ దిగ్గజాలు ఈసారి ఒక అడుగుముందుకేసి తమ వాహనాలపై రూ.2.4 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించనున్నట్టు ప్రకటించాయి. వీటిలో కార్ల తయారీలో అగ్రగామి సంస్థలైన మారుతి సుజుకీ, టాటా మోటర్స్, హోండా, హ్యుందాయ్‌లు పలు మాడళ్లపై డిస్కౌంట్ ఇస్తున్నాయి. ఆర్థిక ప్రయోజనాలలో క్యాష్ డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ ఆఫర్లు, బీమా, విడిభాగాలతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నాయి. అత్యధికంగా రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల లోపు ధర కలిగిన మాడళ్లపై అధికంగా డిస్కౌంట్లు ఇస్తున్నాయి కంపెనీలు.




# స్టేట్‌బ్యాంకు శుభవార్త

తమ బ్యాంకులో అప్పు తీసుకున్నోళ్లకు ప్రభుత్వ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. కేంద్ర బ్యాంకు ఆర్బీఐ ఇటీవల రెపో రేటును తగ్గించిన తరువాత, ప్రధాన బ్యాంకులు ఈ ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేసే పనిలో ఉన్నాయి. తాజాగా ఎస్‌బీఐ కూడా తన కీలక రుణ రేట్లో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్), ఎక్స్‌టర్నల్ బెంచ్మార్క్ లెండింగ్ రేట్ (ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేట్ (ఆర్ఎల్ఎల్ఆర్), బెంచ్మార్క్ ప్రైమ్ లెండింగ్ రేట్ (బీపీఎల్ఆర్), బేస్ రేట్లో కోతలు ఉన్నాయి. డిసెంబర్ 15 నుండి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి. మారిన వడ్డీ రేట్లతో ఈ బ్యాంకులో రుణ గ్రహీతలకు వడ్డీ భారం తగ్గనుంది. నెలవారీ వాయిదాలు (జువీ×) తగ్గుతాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవల రెపోరేటు అంటే వాణిజ్య బ్యాంకులకు తాత్కాలికంగా ఇచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్ల తగ్గించింది. దీంతో ఇది 5.25 శాతానికి తగ్గింది. వృద్ధికి తోడ్పడటానికి ఈ ఏడాది నాల్గవసారి కీలక వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలని గత వారం ఆర్‌బీఐ విధాన కమిటీ నిర్ణయం తీసుకుంది.సవరించిన ఎంసీఎల్ఆర్ రేట్లుచాలా రిటైల్ రుణాలకు కీలకమైన ఎంసీఎల్ఆర్ రేటును అన్ని కాలపరిమితిలలోనూ ఎస్‌బీఐ తగ్గించింది. ఓవర్‌నైట్, ఒక నెల రేట్లు 7.90% నుండి 7.85%కి తగ్గాయి. మూడు నెలల ఎంసీఎల్ఆర్ 8.30 శాతం నుంచి 8.25 శాతానికి రాగా, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతం నుంచి 8.60 శాతానికి తగ్గింది. అనేక గృహ, వాహన రుణాలకు ఉపయోగించే క్లిష్టమైన ఒక సంవత్సరం కాలపరిమితి రుణ రేటు 8.75% నుండి 8.70%కి దిగొచ్చింది. ఇక రెండేళ్ల టెన్యూర్ రుణాలపై 8.80% నుండి 8.75%, మూడేళ్ల కాలపరిమితి లోన్లపై 8.85 % నుండి 8.80 శాతానికి వడ్డీని ఎస్‌బీఐ సవరించింది.ఈబీఎల్ఆర్, ఆర్ఎల్ఎల్ఆర్ కోతలుక్రెడిట్ రిస్క్ ప్రీమియం , బ్యాంక్ స్ప్రెడ్ (దీ్రూ)తో కూడిన ఈబీఎల్ఆర్‌ను ఎస్‌బీఐ 8.15% నుండి 7.90%కి తగ్గించింది.

# అటకెక్కిన టీజీఐఐసీ ఆన్‌లైన్

హైదరాబాద్, డిసెంబర్ 13 : పరిశ్రమలకు భూ కేటాయింపులకు ఉద్దేశించిన గత కేసీఆర్ ప్రభుత్వం రూపొందించిన టీజీఐఐసీ విభాగం కార్యకలాపాలులేక పూర్తిగా పడకేసింది. గత నెల రోజులుగా అధికారులు గ్లోబల్ సమ్మిట్ పేరుతో కార్యాలయాలకు రాకపోవడంతో భూములు కేటాయించాలని కోరుతూ వచ్చే దరఖాస్తుల పరిశీలన కూడా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఆన్‌లైన్ విధానం అటకెక్కింది. పరిశ్రమల స్థాపనకు భూముల కేటాయింపు, అనుమతులకు సంబంధించి బీఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్ ఐపాస్ పేరుతో సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే. ఆన్‌లైన్ ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి వారం-వారం దరఖాస్తుదారులను ఇంటరూలకు పిలిచేవారు. యూనిట్‌కు సంబంధించి సంతృప్తికరమైన పత్రాలు అన్నీ ఉంటే వారికి భూ కేటాయింపులతోపాటు అన్ని అనుమతులూ వెంటనే మంజూరు చేసేవారు. ఈ ప్రక్రియంతా పక్షంరోజుల్లో ముగిసేది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చినప్పటినుంచి ఈ విధానం పూర్తిగా నిలిచిపోయింది. తాము దరఖాస్తు చేస్తుంటే.. పత్రాలు అప్‌లోడ్ కావడంలేదని, టెక్నికల్ ఎర్రర్ అని వస్తున్నదని వారు వాపోతున్నారు. ఎలాగూ దరఖాస్తుల పరిశీలన, భూముల కేటాయింపును ప్రభుత్వం నిలిపివేసినందున దరఖాస్తులను నియంత్రించేందుకు టీజీఐఐసీ కావాలనే టెక్నికల్ సమస్యలు సృష్టించి ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## జీసీసీ లీజింగ్‌లో హైదరాబాద్ హవా

### దేశీయంగా 17 శాతం వాటా .. శావిల్స్ ఇండియా నివేదిక



హైదరాబాద్ : దేశీయంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ) లీజింగ్‌కి సంబంధించి హైదరాబాద్ అత్యంత వేగంగా ఎదుగుతోంది. 2020–24 మధ్య కాలంలో 18.6 మిలియన్ చ.అ. ఆఫీస్ స్పేస్‌తో దేశం మొత్తం మీద 17 శాతం వాటా దక్కించుకుంది. బెంగళూరు తర్వాత రెండో స్థానంలో నిల్చింది. జీసీసీలపై శావిల్స్ ఇండియా రూపొందించిన తాజా నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం దేశవ్యాప్తంగా 112 మిలియన్ చ.అ. జీసీసీల లీజింగ్‌లో టెక్ సిటీల త్రయం (బెంగళూరు, హైదరాబాద్, పుణె) 70 శాతం వాటా దక్కించుకుంది. ప్రతిభావంతుల లభ్యత, నాణ్యమైన మౌలిక సదుపాయాలు, అట్రిషన్ రేటు (ఉద్యోగుల వలస) తక్కువగా ఉండటం మొదలైనవి హైదరాబాద్‌కి సానుకూలాంశాలుగా ఉంటున్నాయి. నివేదికలోని మరిన్ని ముఖ్యాంశాలు.. 2020–24 మధ్య కాలంలో మొత్తం కమర్షియల్ ఆఫీస్ స్పేస్ లీజింగ్ 262 మిలియన్ చ.అ.లుగా ఉండగా, అందులో జీసీసీ లీజింగ్ వాటా 112 మిలియన్ చ.అ.తో 43 శాతంగా నమోదైంది. హెల్త్‌కేర్, ఫార్మా జీసీసీల విషయంలో బెంగళూరు, పుణెలతో పాటు హైదరాబాద్ అగ్రగామిగా ఉంది. జీనోమ్ వేలీలాంటి వ్యవస్థలు ఇందుకు దన్నుగా నిలుస్తున్నాయి. బీఎఫ్ఎస్ఐ, ఇంజినీరింగ్ రంగాల జీసీసీలకు కూడా నగరం కేంద్రంగా నిలుస్తోంది. దేశీయంగా ప్రస్తుతం 1,800 జీసీసీలు ఉండగా, 19 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. 2030 నాటికి ఈ సంఖ్య 2,200 జీసీసీలు, 28 లక్షల మంది ఉద్యోగులకు చేరనుంది. సాఫ్ట్‌వేర్, ఐటీ సర్వీసులు, బీఎఫ్ఎస్ఐ, ఇంజినీరింగ్–తయారీ, ఫార్మా, రిటైల్, కన్జూమర్ సర్వీసుల ఆధిపత్యం కొనసాగనుంది. సంప్రదాయ ఐటీ సర్వీసుల ఉద్యోగాలతో పోలిస్తే జీసీసీల్లో జీతభత్యాలు 12–20 శాతం అధికంగా ఉంటున్నాయి. ఏఐ/ఎంఎల్, డేటా ఇంజినీరింగ్, సైబర్‌సెక్యూరిటీ, ఇంటెలిజెంట్ ఆటోమేషన్, క్లౌడ్ ప్లాట్‌ఫామ్స్‌లాంటి అధునాతన అంశాలకు ప్రాధాన్యత ఉంటోంది. రాబోయే రోజుల్లో 2030 నాటికి జీసీసీల లీజింగ్ ఏటా 30 మిలియన్ చ.అ. మేర పెరగనుంది. 2025–30 మధ్య కాలంలో భవిష్యత్తులో దేశీయంగా ఏర్పాటయ్యే జీసీసీల్లో ఆటోమోటివ్, లైఫ్ సైన్సెస్, సెమీకండక్టర్ కేంద్రాల వాటా 30 శాతంగా ఉంటుంది. అంతర్జాతీయంగా 100 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఆదాయాలు ఉండే జీసీసీ సెగ్మెంట్ కంపెనీలకు వృద్ధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. నిపుణుల లభ్యత, తక్కువ నిర్వహణ వ్యయాలు, పాలసీ సంస్కరణలు, కొత్త ఆవిష్కరణలు మొదలైనవి భారత్‌ను అగ్రగామి జీసీసీ హబ్‌గా నిలుపుతాయి.